**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

**విజయవాడ**
**తేదీ : జనవరి 25, 2016**

**శ్రీయుత నారా చంద్రబాబు నాయుడు గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము.

**ప్రచురణార్థం:** ఈరోజు సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి పెనుమల్లి మధు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాను. – **ఆర్.లక్ష్మయ్య,** ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా!

**విషయం: తొలగించిన ఆరోగ్య మిత్రలను కొనసాగించాలని కోరుతూ..**

రాష్ట్రంలో యన్‌టిఆర్ వైద్య సేవలో గత 8 సంవత్సరాలుగా పనిచేస్తున్న వైద్య మిత్రలను, ఇతర సిబ్బందిని కొనసాగించాలని కోరుతున్నాము. యన్‌టిఆర్ వైద్య సేవ సిబ్బంధికి నష్టదాయకమైన జి.వో నెం.28ని వెంటనే రద్దుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

యన్‌టిఆర్ వైద్యసేవలో 2007 నుండి 1983 మంది ఆరోగ్యమిత్రలు (వైద్యమిత్రలు), టీమ్ లీడర్లు, డిస్ట్రిక్ట్ మేనేజర్లు, ఆఫీసు అసోసియేట్లు తదితర కాంట్రాక్టు సిబ్బంది అతి తక్కువ వేతనాలతో (రూ.5,900–7,288ల నెల వేతనంతో) సేవలు అందిస్తున్నారు. ఈ అరకొర వేతనాలతో రాష్ట్ర వ్యాపితంగా లక్షలాది రోగులకు అవసరమైన వైద్య సేవలను, సలహాలను అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు ఇచ్చిన హామీ ప్రకారం తమకు ఉద్యోగ భద్రత కల్పిస్తుందని, రెగ్యులర్ ఉద్యోగుల మినిమమ్ బేసిక్‌తో సమానంగా 10వ పిఆర్‌సి ప్రకారం వేతనాలను పెంచుతుందని ఎదురు చూస్తున్న సమయంలో ఉన్న ఉద్యోగానికి ఎసరు పెట్టేలా జి.వో 28ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావడం ఏమాత్రం సమంజసం కాదు. అందరిని విధులలో కొనసాగించాలని, జి.వో నెం28ని రద్దుచేయాలని కోరుతున్నాం.

**అభివందనములతో...**

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి